
తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 266 | మంగళవారం | 16 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

## కొత్త రేషన్‌కార్డులపై సీఎం కీలక ఆదేశాలు..!

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



కొత్త రేషన్‌కార్డులను జారీ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సీఎం రేవంత్ కొత్త రేషన్‌కార్డులకు సంబంధించిన డిజైన్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పలు జిల్లాల్లో కోడ్ అమలులోకి వచ్చింది. అయితే, కోడ్ అమలులో లేని జిల్లాల్లో రేషన్‌కార్డుల జారీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు.. మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేస్తున్నారని.. ఈ క్రమంలో వారంతా మళ్లీ దరఖాస్తులు చేయకుండగా అవగాహన కల్పించాలని సూచించారు



# కమలంలో.. అంతర్గత పోరు..?

జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?

19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ?

రాష్ట్రనాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందే చర్చ

రాజాసింగ్‌ను దూరం పెడుతున్నారా..?

గోల్కొండ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ ఆడియో రిలీజ్ ..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించడంతో మళ్లీ రచ్చ మొదలైందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రాజాసింగ్ వంతు వచ్చింది. ప్రకటించిన.. ■ మిగతా 6లో..

## ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. దీని వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మహిళలు మక్కువ చూపుతున్నారు. అదీకాక.. మహిళ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రభుత్వానికి భారీగా నగదు వస్తుందంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అదే విధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్‌ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు–హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో టికెట్లు ముందస్తు రిజర్వేషన్ కోసం https: //tgsrtcbus.inవెబ్ సైట్‌ని సందర్శించాలని సూచించారు.దేశంలో అది పెద్ద నగరాల్లో బెంగళూరు ఒకటి. అక్కడ సైతం తెలంగాణ ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. అలాగే పలువురు వ్యాపార నిమిత్తం తరచూ కర్ణాటక రాజధాని బెంగుళూరు వెళ్లి వస్తూ ఉంటారు. అంతేకాదు.. ప్రభుత్వ కొలువులు నిర్వహించే ఉన్నతాధికారులు సైతం అక్కడ ఉన్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ రాయితీని తీసుకు వచ్చారని సమాచారం. మరోవైపు శని, ఆదివారాలు సెలవులు. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లి వచ్చారు అత్యధికంగా ఉంటారు.అలాంటి వారు.. ఈ రాయితీ

## ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఎవరికీ లేదు

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**



ఢిల్లీలో ఈ నెల 8న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ ఘన విజయం సాధించింది. అయితే ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా బీజేపీ అక్కడ ఇంకా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కనీసం ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయాన్ని కూడా ఆ పార్టీ ఇంకా ప్రకటించలేదు. దీనిపై ఆప్ తీవ్ర విమర్శలు చేస్తోంది. ఢిల్లీ బీజేపీలో ఎవరికీ ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేకపోవడం వల్లనే ప్రభుత్వ ఏర్పాటులో తాత్సారం జరుగుతున్నదని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను 48 స్థానాల్లో బీజేపీ గెలిచింది. వరుసగా రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆప్ ఈ ఎన్నికల్లో కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. అయితే బీజేపీ ఇంకా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇదిలావుంటే ఈ నెల 19 లేదా 20న ఢిల్లీలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.



## రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తున్నారు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం.. ■ మిగతా 6లో..

# యావత్ తెలంగాణ జాతికి హీరో

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు.



ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

## తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాకీయాల్లో కులాల ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసలు ప్రధాని మోదీ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై బీజేపీ భగ్గుమంది.ఇటీవల తెలంగాణలో కులగణన జరిగింది. ఈ నివేదికను సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రభుత్వంపై విమర్శలు పెరిగాయి. ప్రభుత్వానివి కాకి లెక్కలని బీఆర్ఎస్ విమర్శించింది. కానీ బీజేపీ మాత్రం కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటివారు ప్రశ్నించారు. దీనికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా.. బీసీలు.. ముఖ్యంగా హిందువులు నష్టపోతారని సంజయ్ పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ .

■ మిగతా 2లో..

# విద్యకు ఎందుకు.. యూనివర్సిటీ హద్దులు..?

- విద్యార్థులకు దూరమవుతున్న దూరవిద్య.
- మహిళలు,వికలాంగులు చదువుకు దూరమై ఇంటికే పరిమితం.
- దూరవిద్య విద్యార్థులకు వరం లాంటిది.

**గోదావరిఖని, తెలంగాణ ముచ్చట్లు :**

దూరవిద్య విద్యార్థులకు వరము లాంటిది అలాంటిది ప్రస్తుత పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా యూజీసీ కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలతో ఎందరో పేద విద్యార్థులు , మహిళలు, గృహిణిలు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు,ఉద్యోగస్తులు దూరవిద్యకు బహుదూర మవుతున్నారు, ఇటీవల కాలంలో యు జి సి తీసుకువచ్చిన నిబంధనతో ఆ యూనివర్సిటీ పరిధిలో మాత్రమే యూనివర్సిటీలో విద్యార్థులు మాత్రమే చదువుకోవాలని నిబంధనలు తీసుకురావడంతో, రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీ వాటి పరిధిలో విద్యను అందించడం వల్ల చాలామంది విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు, గృహిణులు, ముఖ్యంగా వికలాంగులు విద్యకు దూరమవుతున్నారని మేధావులు అంటున్నారు. యూనివర్సిటీ పరిధి అంటే ఒక విద్యార్థి చదువుకోవాలంటే కేవలం ఆ యూనివర్సిటీ పరిధిలోనే చదువుకోవాలి, లేదా ఇతర యూనివర్సిటీలో చదువుకోవాలంటే 100 నుండి150 కిలోమీటర్లు ప్రయాణం చేసి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలామంది చదువుకు దూరమై ఇంటి దగ్గరే ఉంటున్నారు. ముఖ్యంగా మహిళలు, గృహిణిలు మాత్రం చదువుకు దూరం అవుతున్నట్టు చెప్పొచ్చు.

**దూర విద్యకు ఎందుకు యూనివర్సిటీ పరిధి..**

దూర విద్య అంటేనే ఇంటి దగ్గర కూర్చొని గృహిణిలు, మహిళలు, పేద విద్యార్థులు, ప్రమోషన్ల కొరకు ఉద్యోగస్తులు తమ సమీపంలో ఉన్న యూనివర్సిటీలో చదువుకోవాలని అనుకుంటారు. కానీ యూజీసీ తీసుకొచ్చిన నిబంధనలతో వీరందరికీ ఇబ్బంది ఏర్పడిందని విద్యార్థులు, మహిళలు గృహిణిలు ఉద్యోగస్తులు విద్యకు దూరమవుతున్నట్టు చెప్పొచ్చు, కొన్ని ప్రాంతాలలో దూరవిద్య లేని కారణంగా 100 నుండి 150 కిలోమీటర్లు ప్రయాణం చేసి క్లాసులో కానీ, పరీక్ష సమయంలో వెళ్లి రాయాలంటే ఆర్థిక ఇబ్బందితో పాటు, వ్యయ భారం పడుతుందని, కొన్ని సందర్భంల లో పరీక్షలు రాసి వచ్చే సమయంలో విద్యార్థులు ఆక్సిడెంట్లు అయినా సంఘటనలు ఎన్నో ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు. యూనివర్సిటీ అధికారులను సంబంధిత విషయంపై రాజకీయ నాయకులు, విద్యార్థి నాయకులు మా జిల్లాలో దూర విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యను అందించండి అంటే మీ జిల్లా మా యూనివర్సిటీ పరిధిలో లేదంటూ విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. యూజీసీ అనుమతిస్తే యూనివర్సిటీ అధికారులు సమాధానం ఇస్తున్నారు.

**అసలు దూరవిద్య అంటే ఏంటి.**

దూరవిద్య ఒక చక్కటి వరము లాంటిది విద్యార్థులకు మహిళలు, ఉద్యోగస్తులు, గృహిణిలు, పేద విద్యార్థులు, గ్రామీణ విద్యార్థులు ఇంటి దగ్గర ఉండి విద్యను అభ్యసించేవారు.




యూనివర్సిటీలు వివిధ ప్రాంతాలలో దూరవిద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. దూరవిద్య కేంద్రాల ద్వారా విద్యను అభ్యసించి ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతము యూజీసీ తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో పేద విద్యార్థులు, గ్రామీణ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ముఖ్యంగా వికలాంగులు, గృహిణిలు విద్యకు దూరమవుతున్నారు. ఉద్యోగస్తులు తమ ఉన్నచోటనే ఉద్యోగం చేసుకుంటూ దగ్గర్లో ఉన్న కేంద్రాల్లో చదువుకుంటూ ప్రమోషన్ల కొరకు పరీక్షలు రాస్తారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో వీరందరికీ దూరవిద్య బహుదూరం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వము యూజీసీతో చర్చలు, సంప్రదింపులు జరిపి, యూజీసీ తీసుకువచ్చిన యూనివర్సిటీ పరిధి తొలగించి, దూరవిద్య కేంద్రాలను తెలంగాణ రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.కొన్ని యూనివర్సిటీలు దూరవిద్య కు దూరం.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీలలో పూర్వము కాకతీయ యూనివర్సిటీ అనుబంధమైన దూర విద్యా కేంద్రం ( ఎస్డిఎల్సిఈ)కేంద్రం ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలంతా విద్యను అభ్యసించేవారు. ప్రస్తుతం దూరవిద్యలో చదవాలంటే 100 నుండి150 కిలోమీటర్ల దూరం వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కొందరు విద్యార్థులకు, ఆర్థిక,దూరభారంతో , చదువును మధ్యలో ఆపేసి కూలి పనికి వెళ్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరవిద్య కేంద్రాలను రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థులు మేధావులు కోరుకుంటున్నారు.



## మెట్రో సెకండ్ ఫేజ్‌లో నయా టెక్నాలజీ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్– మేడ్చల్ కారిడార్, 22కిలోమీటర్ల జేబీఎస్– శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తారు. సాధారణంగా ప్రతి అర కిలోమీటర్‌కు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోంది. ఒక్కొక్క బోర్ హోల్ ను ఏభై నుండి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టి తనంగానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు.ఇప్పటికే హెచ్ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ వారు కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ వారు జేబీఎస్ ? మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ ? శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మెట్రో ఎండీ తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం..? ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్ లను సంపూర్ణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.

## తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్..!

మొదటిపేజీ తరువాయి

ఓబీసీలను ముఖ్యమంత్రులను, ప్రధానులను చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం మోసం చేస్తుందని కమలం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్.. ప్రధాని కుల ప్రస్తావన తీసుకొచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నా. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మోదీది పుట్టుకతో ఉన్నత కులం. కానీ 2001లో ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీ కులాల్లో కలుపుకున్నారు అని’ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 14న శుక్రవారం నాడు రేవంత్ ఈ కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్లు ఇచ్చారు. రాహుల్ గాంధీ కులం ఏంటని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కులగణనపై తాము ప్రశ్నిస్తుంటే.. మోదీ కుల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశంపై రెండ్రోజులుగా బీజేపీ నేతలు మాటల దాడి చేస్తున్నారు. దీంతో తెలంగాణ రాజకీయం అంతా కులాల చుట్టూ తిరుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీ.. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని వాద్ నగర్ ప్రాంతంలో జన్మించారు. మోద్ ఘాంచి అనే కులంలో మోదీ పుట్టారని బీజేపీ నేతలు చెబుతున్నారు. మోదీ పుట్టినప్పుడు ఆయన కులం జనరల్ (ఓసీ) జాబితాలోనే ఉంది. కానీ.. మండల్ కమిషన్ సిఫారసు మేరకు మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్ ప్రభుత్వం ఓబీసీల జాబితాలో చేర్చింది.’మండల్ జాబితా 91(ఎ)లో మోద్ ఘాంచి కులం ఉంది. 1994 జూలై 25న ఓబీసీ కులాల జాబితాలో మోద్ ఘాంచి కులాన్ని చేర్చుతూ.. గుజరాత్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే అంశాన్ని జాతీయ బీసీ కులాల కమిషన్ వెల్లడించింది’ అని ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ‘మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్‌లో ఓబీసీ జాబితాలో చేర్చే సమయంలో.. నరేంద్ర మోదీ ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన సంస్థ కోసం పనిచేసేవారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే గుజరాత్‌లో అధికారంలో ఉంది’ అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## అంజనేయ స్వామి ఆలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు బంజారాహిల్స్‌లో ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కెసిఆర్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది నగర్ గ్రౌండ్ నుంచి తెలంగాణ భవన్ వరకు లాంగ్ లైవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ భారీ పాదయాత్ర నిర్వహించారు.

## 400కు పైగా కంపెనీలు ఉన్నాయిల

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మరో వివాదం చుట్టుముట్టింది. నిషేధిత చైనా డ్రోన్‌ను ఆయన ఎగురవేశారు. ఇలాంటి టెక్నాలజీ దేశంలో లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి. రాహుల్ గాంధీ శనివారం ఎక్స్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. 2022లో భారత్ నిషేధించిన చైనాలోని షెన్‌జెన్‌కు చెందిన డీజేపీ టెక్నాలజీ కంపెనీ తయారు చేసిన డ్రోన్ ఎగురవేశారు. ఆ తర్వాత డ్రోన్స్ అండ్ వార్స్ గురించి ఆయన మాట్లాడారు.కాగా, డ్రోన్‌లను తయారు చేయడానికి దేశానికి బలమైన ఉత్పత్తి స్థావరం అవసరమని రాహుల్ గాంధీ తెలిపారు. ఉత్తి మాటలు కాదంటూ ప్రధాని మోదీపై మండిపడ్డారు. ‘డ్రోన్‌లు కేవలం ఒక సాంకేతికత కాదు, అవి బలమైన పారిశ్రామిక వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తు దీనిని గ్రహించడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారు. ఆయన ఏఐపై ‘టెలిప్రాంప్టర్’ ప్రసంగాలు చేస్తున్నారు. మన పోటీదారులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకుంటున్నారు. భారతదేశానికి బలమైన ఉత్పత్తి స్థావరం అవసరం, ఉట్టి మాటలు కాదు’ అని విమర్శించారు. డ్రోన్ల భాగాలు దేశంలో తయారు కావడం లేదని, ఆప్టిక్స్ గురించి కూడా తయారుదారులకు అవగాహన లేదని ఆరోపించారు. మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను డ్రోన్ ఫెడరేషన్ ఇండియా (డీఎఫ్ఐ) అధ్యక్షుడు స్మిత్ షా



ఖండించారు. భారత డ్రోన్ పరిశ్రమను అవమానించేలా నిషేధిత చైనీస్ డ్రోన్‌ను గర్వంగా ప్రదర్శించడాన్ని విమర్శించారు. డ్రోన్ సాంకేతికపై రాహుల్ గాంధీ వాదనలను కూడా తోసిపుచ్చారు. ప్రస్తుతం దేశంలో వివిధ రకాల డ్రోన్‌లను తయారు చేసే 400కు పైగా కంపెనీలు ఉన్నాయని తెలిపారు. కాగా, బీజేపీ కూడా రాహుల్ గాంధీపై మండిపడింది. ‘ఇది మరో బుద్ధిహీనమైన, తప్పుడు సమాచారం. పూర్తిగా తప్పుదారి పట్టించే వీడియో’ అని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు. నిషేధిత డ్రోన్‌ను రాహుల్ గాంధీ ప్రదర్శించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఆయనకు నిబంధనలు పట్టవా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కూడా చైనాను సమర్థిస్తారని ఆరోపించారు. భారతీయ స్టార్టప్‌లు చాలా అధునాతనమైన డ్రోన్లు తయారు చేస్తున్నాయని కౌంటర్ ఇచ్చారు.

## చేనేత వస్త్రాలకు మార్కెట్ సదుపాయం

**న్యూఢిల్లీ , తెలంగాణ ముచ్చట్లు :**

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# ఖురాన్‌ను ప్రేమించండి..!

- మహ్మద్ అబ్దుల్ ఖవీ



**ఖమ్మం బ్యూరో , తెలంగాణ ముచ్చట్లు:**
పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. ఖురాన్‌ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని గొల్లగూడెంలో గల తాలీముల్ ఇస్లాం మదర్సా వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో అబ్దుల్ ఖవీ ప్రధానోపన్యాసం చేశారు. ఇంత కాలం చెడు వ్యసనాలకు అలవాటు పడి సంప్రదాయాలను నిర్లక్ష్యం చేసిన, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రేపటి తరం పిల్లలకు ఇస్లాం విద్యతో పాటు ఇంగ్లీషు మీడియం పాంఠ్యాంశాలను బోధించే.. ఇటువంటి మదర్సాలను ప్రోత్సాహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దురదృష్టవశాత్తు పాలకుల కన్ను వక్ఫ్ ఆస్తులపై పడిందని, వాటిని కాజేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. అందుకే మొన్నటికి మొన్న పార్లమెంట్లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఏ ఉద్దేశంతో తమ ఆస్తులను వక్ఫ్ చేశారో.. ఇకపై ఆ లక్ష్యం నెరవేరే స్థితి కనిపించడం లేదని వాపోయారు. తాలీముల్ ఇస్లాం మదర్సాను నిలబెట్టేందుకు కృషి సల్పుతున్న ప్రతి ఒక్కరి త్యాగం వృథా కాదని, కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు.. వరకట్న దురాచారంపైన, ఇస్లామిక్ విద్యాసంస్థల ప్రాముఖ్యత పై రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 12 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజే శారు. ఈ సభలో తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





## రంగరాయిగూడెం గ్రామసస్తులకు న్యాయం జరగాలి

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**
మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ సమీపంలో రూల్స్ విరుద్దంగా అక్రమంగా నిర్మిస్తున్న లేయర్ కోళ్లఫామ్ నిర్మాణం నిలిపివేయాలని. అనుమతులు రద్దు చేయాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి డిమాండ్ చేశారు. రంగరాయగూడెం గ్రామస్తులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకీష్ కుమార్,రోహిత్ సింగ్ ఠాకూర్ లను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం గాదె పృథ్వి మాట్లాడుతూ దళితవాడ సమీపంలో జనావాసాలకు 300 మీటర్ల దూరంలోనే రూల్స్ విరుద్ధంంగా కోళ్ల ఫామ్ నిర్మించడం చట్ట విరుద్ధమన్నారు. పక్కనే ఉన్న చెరువు కుంట తూము పూడిచి,కట్టను బలహీనపరిచి కోళ్ల ఫామ్ నిర్మాణం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులతో కలిసి నిర్మాణస్థలాన్ని పరిశీలించి సమస్య తీవ్రత తెలుసుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పలుమార్లు మండల అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని న్యాయం కోరుతూ గ్రామ యువత జనసేనపార్టీని ఆశ్రయించారని తెలిపారు.వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ బిఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదెపాక అనిల్ కుమార్, సామాజికవేత్త గజ్జి దయాకర్, గ్రామస్తులు రాడపాక రంజిత్ కుమార్, కళ్యాణ్, జిల్లాపెల్లి శ్రీను, ప్రభాకర్, తాటికాయల రంగయ్య, మంద రాజశేఖర్, సోమ మల్లయ్య, గొట్టే భాస్కర్, ప్రశాంత్,అనిల్ తదితరులు ఉన్నారు.





## ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం మరియు పాఠశాలల్లో చేపడుతున్న విద్యుకరణ పనులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 మరుగుదొడ్ల మరమ్మత్తులు రేపటి లాగా పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బట్టలు ఆరబట్టేందుకు గాను ఏర్పాటుచేసిన పైప్ ఫిట్టింగ్ మరియు తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని బెడ్లు అందుబాటులోకి వచ్చినవి,ఇంకా ఎన్ని రావలసి ఉన్నది అని ఆరా తీశారు. విద్యార్థుల అందరికీ సరిపడా బెడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్రు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓఏ పద్మశ్రీ, డిఆర్డి. సన్యాసయ్యలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడు తూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. ఖమ్మంలోని గ్లోరీ జీసస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనను ఖమ్మం దగ్గరలో ఉన్న బీసీ గురుకులంలో స్వీపర్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిబిసిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.తిరుమలాయపాలెం మండ లం బచ్చోడు గ్రామంలోని బి. విజయ, బచ్చోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 7.5 లక్షలు ఖర్చుచేసి టాయిలెట్ల రిపేర్లు, కరెంట్ నీటి వసతి కోసం పనులు చేశామని, తమకు అడ్వాన్స్ 25 వేలు మినహా ఏ బిల్లు రాలేదని, తమకు త్వరగా బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు - మల్లికల కూతురు శ్రీహారిక - సతీష్ యాదవ్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన యాదవులు జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో, స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని, అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, భారతదేశాన్ని ప్రభావితం చేస్తున్నాయని, మంత్రులు ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంత మంది స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని, ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్ ఇతర యాదవ సంఘం నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు



# కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పెద్దమందడి మండల అల్వాల గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సువర్ణ జగన్ మోహన్ రెడ్డి,పాల్గొని కేక్ కట్ చేస్తూ బాణా సంచార పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ మాలపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,బాలకృష్ణ యాదవ్,సునీల్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్ ,ఆటో కృష్ణ,నిలవర్ధన్ గౌడ్, భీమన్న, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంకు దరఖాస్తు చేసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
అర్హులైన విద్యార్థులందరూ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఇంటరన్ షిప్ ఎంపికైన విద్యార్థులకు నెలవారీ భత్యం 5000 మరియు ఒకసారి 6000 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం ఆరు నెలలు ఉద్యోగ శిక్షణ మరియు వాస్తవ ప్రపంచ అనుభవాన్ని, అతి పరమైన వాణిజ్య నెట్వర్కను రూపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి, కుటుంబంలో ఎవ్వరూ ప్రభుత్వ ఉద్యోగై ఉండరాదని తెలిపారు. విద్యార్హతలు 10వ, 12వ, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లమా లేదా డిగ్రీ కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2023-24)లో కుటుంబ సంవత్సరాల ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు https://pminternship.mca.gov.in ద్వారా మీ ఆసక్తుల ఆధారంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ ల ను ఎంచుకొని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. మీ పరిధిలోని యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, స్వాతంత్రం పొందడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకునేలా అందరూ ప్రోత్సహించాలని తెలిపారు. ఈ ఇంటరన్ షిప్ మొదటి దశలో ఇప్పటికే 2.5 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించారని, రెండవ దశలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియ తేది 12-02-2025 నుండి 11-03-2025 వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారందరూ అద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ పథకం దరఖాస్తు కు సంబంధించి సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800116090 లేదా https:// pminternship. mca. gov.inకు సంప్రదించగలరని కలెక్టర్ తెలిపారు.ఈ క్రింది అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో పూర్తి దరఖాస్తు ప్రక్రియను వివరంగా పొందవచ్చు.



కేసీఆర్ బర్త్డే సందర్భంగా మొక్క నాటిన

## మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లో సోమవారం టిఆర్ఎస్ నాయకులు హనుమకొండ జిల్లా మాజీ విజిలెన్స్ కమిటీ నెంబర్ కొట్టే ప్రవీణ్ కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన మహా గొప్ప నేత కెసిఆర్ అని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోయిన మహానేత అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శంగా తీసుకొని యువత ముందు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం టిఆర్ఎస్ నాయకులు పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు

## ఖమ్మంలో నేడు మిర్చి రైతుల మహా ధర్నా



**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నారు. తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో జరిగిన సమావేశంలో రైతు సంఘం నాయకులు ఈ విషయాన్ని వెల్లడించారు.రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు మాట్లాడుతూ, మిర్చి పండించేందుకు రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నా, సరైన ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మార్కెట్లో మిర్చి ధర పడిపోవడంతో అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మరికొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పలు దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయని, మరణించిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ ఏడాది పంట సాగుకు భారీ ఖర్చు వచ్చినప్పటికీ, మార్కెట్లో తక్కువ ధరలు కల్పించడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒక్కో ఎకరానికి రూ. 2.5 లక్షల వరకు ఖర్చు పెట్టినా, దిగుబడి తగ్గడంతో రైతులకు ఆర్థికంగా భారీ దెబ్బతగిలిందని తెలిపారు. గత ఏడాది క్వింటాకు రూ. 23,000 వరకు ధర లభించగా, ప్రస్తుతం రూ. 13,000కి కూడా విక్రయించలేక పోతున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిలో మిర్చి క్వింటాకు రూ. 25,000 నిర్ణయించి, నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఖమ్మం జిల్లాలో మిర్చి సాగు విస్తారంగా జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. నేడు ఉదయం 9 గంటలకు ఖమ్మం మార్కెట్ వద్ద జరిగే మహా ధర్నాను రైతులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెరసాల వెంకటయ్య, దొడ్డి పిన్ని నాగేశ్వరరావు, కొమ్మూరి గోపాలరావు, పెరసాని సత్యనారాయణ, చెరుకుమళ్ల వెంకటయ్య, అమరనేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో

## గులాబీ పార్టీకు పట్టం



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంజిల్లా,సత్తుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు కూసంపూడి మహేష్ కేక్ కట్ చేసి గులాబీ నేతలకు తినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ పార్టీ కు ప్రజలు పట్టం కడతారని అన్నారు.మాజీ ఆత్మ చైర్మన్ వనమా వాసు,దొడ్డ శంకరరావు,కాల్నేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

- ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి
- క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో
- సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్ల లోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ (ఈ అండ్ ఎం), శ్రీ ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), శ్రీ కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్‌డీఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం (మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు ,మరియు కిరాణా షాపులు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుటకు, పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పొందడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.సింగరేణి మండలంకు చెందిన బాలు తమ గ్రామానికి కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం చింతపేట గ్రామానికి చెందిన 57 మంది గ్రామస్తులు బోర్లు, కరెంటు మోటార్లు ఇప్పించుటకు, కామేపల్లి మండలానికి చెందిన బాలు సీసీ రోడ్డు వేయించడానికి కాంట్రాక్ట్ పనులు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం తిరుమల కుంట గ్రామానికి చెందిన గ్రామస్తులు అంగన్వాడి సెంటర్ భవనం నిర్మించుట కొరకు, గుండాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన వెంకయ్య సోలార్ విద్యుత్ ద్వారా బోర్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, సుజాతనగర్ మండలంకు చెందిన బుజ్జి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కామేపల్లి మండలానికి చెందిన లక్ష్మీ ట్రై కార్ ద్వారా బొలెరో వాహనం ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన సీతారాములు పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి,విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కరన్, ఏ పీ ఓ పవర్ వేణు, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఎల్‌టిఆర్‌డిటి మనిధర్, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో నరేందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ఈఓ లింగ నాయక్,జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఇతర విభాగాల సిబ్బంది భద్రమ్మ, మమత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.




# న్యాయం చేయండి

- చేను ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- పాపటపల్లి రైల్వే స్టేషన్లో 60 ఏండ్ల చెట్లుని అక్రమంగా నరికి అమ్ముకున్న వారిపై చర్యలు చేపట్టాలి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

# కేసీఆర్ జన్మదినంతో గులాబీ నేతలలో నూతనోత్సాహం!



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.కేసీఆర్ జన్మదిన వేడుకలతో గులాబీ నేతలలో జోష్,నూతనోత్సాహం అగుపించింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు,దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ దుబా శ్రీనివాసరెడ్డి, మర్లపాడు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నల్లగుండ్ల అంజిరెడ్డి,దోర్నాల వేణుగోపాలరెడ్డి, మందపాటి బాబురెడ్డి,లచ్చన్నగూడెం సహ కార సంఘం అధ్యక్షులు గంధ్ర సోమిరెడ్డి,పుచ్చకాయల శంకర్ రెడ్డి,నూనె హరిబాబు, తాళ్లూరి రామారావు,కొండపల్లి రాంబాబు, గాదె శ్రీనివాస రావు, కుక్కపల్లి సుధాకర్,కొరకొప్పు వెంకటేశ్వర రావు, పుల్లారెడ్డి,రావూరి శ్రీను,ముల్లంగి నాగరాజు, కొమ్ము విజయ్, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులతో ముచ్చట్లు!



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ఖమ్మం జిల్లా, వేంసూరు మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'చిన్నారులతో ముచ్చట్లు ' కార్యక్రమాన్ని ఐసిడిఎస్ బీరాపల్లి సెక్టార్ సూపర్ వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆహ్వానితులుగా సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ పాల్గొని బ్యాడ్ టచ్,గుడ్ టచ్‌పై చిన్నారులకు ఆట పాటలతో అర్థమయ్యేలా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తులను చర్యలు తీసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు...**

కొత్తగూడెం పట్టణంలో నివాసం ఉంటున్న ఆకుల నాగేశ్వరరావు అక్షర టౌన్ షిప్ కొత్తగూడెం బ్రాంచ్ నందు నాలుగు లక్షల రూపాయలు నెల వడ్డీకి డిపాజిట్ చేసి ఉన్నానని, అందులో మూడు లక్షల రూపాయలు గడువు తీరిన పైకము చెల్లించడం లేదని ఈ విషయమై మేనేజర్ 3 లక్షల రూపాయలకు చెక్కు ఇచ్చి ఉన్నారని, అవి బ్యాంకులో వేయగా రిటన్ అయ్యాయని కావున నా డబ్బులు ఇప్పించగలరని అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చిట్టి రామవరం కు చెందిన బానోతు రాములు తులిశ్యా ప్రభుత్వం కల్పించిన ఆరు గ్యారంటీల పథకం గ్రామ సభ జరిగిన రోజున నాకు ఆరోగ్యం బాగా లేక హాస్పటల్లో ఉన్నానని దానివల్ల ఆరు గ్యారంటీల పథకం కోల్పోయానని మళ్లీ నాకు అవకాశం కల్పించగలరని నాకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని మరియు మాకు కరెంటు, గ్యాస్ సబ్సిడీ ఇప్పించ గలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెంది న ధర్మసోత్ గోపా బద్రు నేను లంబాడి ఎస్టి కులమునకు చెందినవాడని నా భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకొనుగా భద్రాచలం యస్ డి సి జె డబ్ల్యూ కోర్టులో ఎల్ టి ఆర్ కేసు పెట్టగా 22/5/2019 న ఆర్డర్లు ఇస్తూ నా భూమిని అప్ప చెప్పమని పాల్వంచ తహసిల్దార్ కు ఆర్డరు ఇచ్చినారని కానీ తహసిల్దార్ పాల్వంచ వారు నా భూమిని నాకు అప్పగించుటలేదని సదరు ఆర్డర్ ప్రకారం నా భూమిని నాకు అప్పగించమని చేసిన దరఖాస్తును పరిశీ లించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్‌కు ఎండార్స్ చేశారు.దమ్మపేట మండలం బాలరాజు గూడెం గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీరాముల బుచ్చి బ్రహ్మం దమ్మపేట మండలం పట్వారి గూడెం రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 3/ఇ లో 0-03, సర్వేనెంబర్ 4/ఇలో 0-12 కుంటలు, సర్వేనెంబర్ 4/అ లో 0-10 కుంటల పట్టాభూమి ఉన్నదని, వార సత్వంగా మా తల్లిగారు రాసి ఇచ్చిన భూమిని మా అన్న కుమారుడు శ్రీరాముల శ్రీనివాసరావు ఆక్రమించారని కావున విచారణ చేపట్టి సదరు భూమి ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలను నిమిత్తం దమ్మపేట తాసిల్దార్ కు ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కాన్పూర్ ఐఐటీలో చదవి.. చివరకు..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని నెలలుగా వినిపిస్తున్న పేరు మస్తాన్ సాయి. మొదట డ్రగ్స్ కేసులో అరెస్టైన మస్తాయి సాయి ఆపై అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేసి వేధింపులకు గురిచేస్తున్నాడని మరికొన్ని సెక్షన్లు కేసులో చేర్చారు. యువతులను ట్రాప్ చేసి వారికి కూల్ డ్రింక్స్ లో మత్తు మందు ఇచ్చి వందల మంది నగ్న వీడియోలు రికార్డ్ చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. మరోవైపు డ్రగ్స్ విక్రయాలతో పాటు అతడికి నిర్వహించిన డ్రగ్స్ టెస్టులోనూ పాజిటివ్ గా తేలింది. రాజ్ తరుణ్ మాజీ లవర్ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో పాటు డ్రగ్స్ కేసు, అమ్మాయిల వీడియోలు అంటూ మస్తాన్ సాయి చిక్కు?ల్లో ఇరుక్కున్నాడు. సాధారణంగా డ్రగ్స్ కేసులు, అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేశాడనో, సెలబ్రిటీలతో వివాదంలో చిక్కుకుంటేనే అందరి ఫోకస వారిపై ఉంటుంది. ఇంతకీ అతనెవరు అతడి బ్యాక్‌గ్రౌండ్ ఏంటన్న విషయాలు సెర్చ్ చేస్తుంటారు. ప్రస్తుతం మస్తాన్ సాయి ఏం చేసేవాడు, అతడి బ్యాక్‌గ్రౌండ్ పై ఇంటర్నెట్‌లో చెక్ చేసిన వారు అతడు ఐఐటీయన్ అని తెలిసి షాకవుతున్నారు. మస్తాన్ సాయిది అసలు పేరు రవి బావాజి మస్తాన్‌రావు. గుంటూరు జిల్లా మస్తాన్ సాయి స్వస్థలం. అతడి తల్లిదండ్రులు గుంటూరులోనే ఉంటారు. మస్తాన్ సాయి కుటుంబసభ్యులు గుంటూరు మస్తాన్ దర్గా ధర్మకర్తలుగా ఉన్నారు. చదువులో టాలెంటెడ్ అయిన మస్తాన్ సాయి ఐఐటీ కాన్పూర్ లో బీటెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ జాబ్ కూడా చేశాడు. ఆపై సొంతంగా చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ రన్ చేశాడని సమాచారం. ఈ క్రమంలో పబ్‌లకు వెళుతూ లగ్జరీ లైఫ్‌నకు అలవాటు పడిన మస్తాన్ సాయి పార్టీలతో కాలక్షేపం చేసేవాడు. ఆపై డ్రగ్స్ దందా మొదలపెట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. పబ్‌లకు వెళ్తూ మొదట డ్రగ్స్ తీసుకోవడం మొదలుపెట్టి, ఆపై అదే బిజినెస్‌గా మార్చుకుని టాలీవుడ్‌కు చెందిన పలువురితో పరిచయాలు పెంచుకున్నాడు. రిచ్ పర్సన్‌లా కనిపిస్తూ అమ్మాయిలను ట్రాప్ చేసేవాడు. మరోవైపు కొన్ని సోషల్ అకౌంట్లతో యాక్టివ్‌గా ఉంటూ సినిమాల్లో నటించాలని ఆశపడే అమ్మాయిలను ట్రాప్ చేశాడని ఆరోపణ లున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో చాట్ చేసి వారికి తెలియకుండానే కూల్ డ్రింక్స్‌లో మత్తు మందు కలపడం, డ్రగ్స్ చాక్లెట్లు ఇచ్చి వారిని లోబర్చుకునేవాడు. మత్తులో ఉన్న యువతులను అశ్లీల వీడియోలు తీయడం, వారితో ఏకాంతంగా గడిపిన సమయం లోనూ సీక్రెట్‌గా వీడియోలు రికార్డ్ చేసి స్టోర్ చేశాడు. నగ్న వీడియోలు ఉన్నాయంటూ బ్లాక్‌మెయిల్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తూ లగ్జరీ లైఫ్ లీడ్ చేసేవాడు. కొందరు అమ్మాయిల్ని బెదిరించి వారికి తెలియకుండా మళ్లీ వీడియోలు రికార్డు చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. తరుణ్ మాజీ లవర్ లావణ్యతో 2022 నుంచి మస్తాన్ సాయికి పరిచయం ఉంది. తనకు తెలియకుండానే మస్తాన్ సాయి డ్రగ్స్ కు అలవాటు చేశాడని లావణ్య ఆరోపించింది. రాజ్ తరుణ్ తో తన రిలేషన్ బ్రేక్ కావడానికి కారణం అయ్యాడని.. తనను సైతం లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. రాజ్‌తరుణ్ చెప్పాడని లావణ్య వీడియోలను డిలీట్ చేశాడని సమాచారం. ఓ వివాహ వేడుకకు వచ్చిన సమయలో లావణ్యపై లైంగిక దాడికి యత్నించాడని లావణ్య తెలిపింది. చాలా మంది అమ్మాయిల వీడియోలు తీసి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని నార్సింగి పోలీసులకు గత ఏడాది ఫిర్యాదు చేసింది. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు గుంటూరు వెళ్లి మస్తాన్ సాయిని అరెస్ట్ చేయడం తెలిసిందే.కేసు, నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయి కస్టడీ ముగియడంతో రంగారెడ్డి కోర్టు ఇటీవల 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులు మస్తాన్ సాయిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే కస్టడీ విచారణలో నిందితుడు మస్తాన్ సాయి కీలక విషయాలు బహిర్గతం చేసినట్లు సమాచారం. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లో వందల మంది యువతుల అశ్లీల వీడియోలను పోలీసులు గుర్తించారు. పార్టీలో కూల్ డ్రింక్ లో డ్రగ్స్ కలిపి, వారు మత్తులోకి జారుకున్నాక నగ్నంగా వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. వారి పేర్లతో ఫోల్డర్స్ క్రియేట్ చేసి.. వాటితో బెదిరింపులకు పాల్పడి కొందరిపై అత్యాచారానికి పాల్పడినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లోనూ పార్టీలు జరిగేవని, అవి డ్రగ్స్ పార్టీలేనా.. అయితే ఎవరెవరు వచ్చేవారనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. బిగ్ బాస్ కంటెస్టెంట్, ఆర్జే శేఖర్ బాషాతో పాటు టాలీవుడ్ హీరో నిఖిల్ సైతం ఈ కేసులో చిక్కుకున్నాడు. వీరి వీడియోలు సైతం మస్తాన్ సాయి వద్ద ఉండటంతో ఈ కేసు కలకలం రేపుతోంది. మరోవైపు రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య వివాదం ఎలాగూ ఉంది.

## కోనేరు కోనప్ప దారెటు..?

**అదిలాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనం అంటే సిర్పూర్ నియోజకవర్గానిదే.. ఎప్పుడు ఏది జరిగినా రాష్ట్రవ్యాప్త చర్చకు దారి తీస్తుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది.. రాజకీయపరంగా ఎప్పుడూ సైలెంట్ గా ఉండే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచనాలకు దారి తీస్తున్నాయి. ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు బయటపెట్టినట్లయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు. సొంత పార్టీలోనే అసమ్మతి రాజుకోవడంతో కోనప్పా మండిపడుతున్నారు.తాను చెప్పిన పనులతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటం ఆయన కోపానికి ఆజ్యం పోసినట్లయ్యింది. దీంతో ఏం చేయాలనే విషయంలో ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి తోడు ఇటీవలే ఆయన తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన తర్వాత బీఎస్పీ పార్టీలో చేరి, ఆ తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని అటు నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు ఆ పార్టీలోనే ఆయనకు ఇబ్బందులు తప్పడం లేదు.. స్థానికుడైన ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయినా.. దండే విఠల్ రూపంలో కోనప్పకి కాంగ్రెస్ లో అడ్డంకిగా మారారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్‌కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇక ఇదంతా ఒక్కెత్తు కాగా, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో విడుదల చేయించిన నిధులు, అభివృద్ధి పనులను సైతం రద్దు చేయించడం ఆయనకు పుండు మీద కారం చల్లినట్లైంది. వీటన్నంటిని గమనించిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీనీ వీడేందుకు సిద్ధమయ్యారు.ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ



రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా వెంట ఉంటూ నన్నే ముంచిన ఘటాలు ఉన్నారని అన్నారు. గుడిపేట, వీర్ధండి బ్రిడ్జి నిర్మాణానికి ప్రజలు ఉద్యమం చేయాలన్నారు. పదవిలో ఉన్న నాయకులు మీ ఊరికి వస్తే నిలదీయండంటూ పిలుపునిచ్చారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటీవలే కేస్లాపూర్ నాగోబా జాతరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మీతో కలిసి వచ్చి నాగోబాను దర్శించుకున్నారు. అప్పుడే ఈ విషయం తేటతేల్లైంది కానీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవలే ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటల్లో రెండు, మూడు సార్లు కేసీఆర్ ను పొగడడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని, అందులో ఉన్న మంత్రులు, నాయకులను తిట్టడం దానికే సంకేతం అని పలువురు స్పష్టం చేస్తున్నారు.కేసీఆర్ దేవునిలా వంతెనలు, రోడ్లు మంజూరు చేశారని ఆయన ప్రసంగంలో చెప్పుకొచ్చారు. అదే సమయంలో కేసీఆర్ దయతోనే ఈ ప్రాంత రైతులకు వేల సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించగలిగానని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను పొగుడుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని తిడుతూ తాను మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్న సమయంలో కోనేరు దారెటు..? అనేది కొద్ది రోజుల తర్వాత కానీ తెలియదు..!

## గ్రాడ్యుయేట్స్ బంగారు భవిష్యత్తు కోసం నరేందర్ రెడ్డిని గెలిపించండి

**సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :** సంగారెడ్డి జిల్లా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నాయకుల సమక్షంలో పట్టబద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోరిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల ని ఘనంగా శాలువాతో సన్మానించి విత్ డ్రా నామినేషన్ ఫామ్ ను అందజేసిన సందర్భంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలియజేస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ, సిద్దిపేట ఓయూ పీజీ కాలేజీలో, మరియు మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్, జిల్లాలలో గ్రాడ్యుయేట్స్ యొక్క పరిస్థితులు తినడానికి తిండి లేక, సరైన మౌలిక వసతులు లేక బాధపడుతున్న పట్టభద్రుల యోగక్షేమాల కోసం తేదీ 10 ఫిబ్రవరి రోజున కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేయుటకు నామినేషన్ విజయవంతంగా దాఖలు చేయడం జరిగింది, అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి నాయకత్వాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల సంక్షేమం కోసం ఉపయోగించుటకు, అహర్నిశలు పట్టభద్రుల సమస్యలు పరిష్కరించుటకు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం విత్ డ్రా చేసిన నామినేషన్ పత్రాన్ని తెలంగాణ ఇండస్ట్రియ ల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డికి అందజేశారు.

ఈ సందర్భంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు నాలుగు ఉమ్మడి జిల్లాల పర్యటన కొనసాగిస్తామని అందుకు పట్టభద్రులు అంద రూ ఏకతాటిపై ఐక్యతతో కాంగ్రెస్ పార్టీని బలప రిచి మెదక్, నిజాంబాద్ ,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ, సోషల్ మీడియా ప్రచారకులు జయరాజ్ పాల్గొన్నారు.



## కరుణాపురంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సేవా కార్యక్రమాలను నిర్వహించి, గ్రామంలోని పేద ప్రజలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల లబ్ధి పొందిన వారిని కలుసుకుని కేసీఆర్ పాలనను కొనియాడారు.కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి నేతృత్వం వహించి, ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని నేతలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం తర్వాత ఆయన పాలనలో రైతులకు రుణమాఫీ, రాయితీ చమురు, పెట్టుబడి సహాయం, రైతుబంధు వంటి పథకాలతో వ్యవసాయ రంగం బలపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆమంచ కుమార్, సామ్రాట్, సుమన్, ప్రవీణ్, ప్రతాప్, ప్రశాంత్, బబ్లూ, మనోహర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు, స్వీట్స్ పంపిణీ



**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు :** మండలంలోని క్యాతంపల్లి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కురుసపల్లి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం గ్రామస్తులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక యువత పాల్గొని సందడి చేశారు. అనంతరం కురుసపల్లి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారని, ప్రత్యేక రాష్ట్రం వచ్చాక అభివృద్ధికి పునాది వేసిన ఘనత ఆయనదే అని కొనియాడారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో పాల్గోనండి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం



జరగాలి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు.దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగింది. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారుతిని ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు .కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదు. వారు తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు ,మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలి. వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు.

## ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

పథకాన్ని వినియోగించుకొంటే వారికి నగదు ఆదా అవుతోందని ఆర్టీసీ అధికారులు వివరిస్తున్నారు. ఇంకోవైపు.. హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో సైతం ఈ తరహా ప్రవేశపెట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. అదీకాక ఇప్పటికే ఆర్టీసీ ఎండీ, వైస్ చైర్మన్ వి.సి. సజ్జనార్.. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో ప్రయాణికులకు రాయితీ కల్పిస్తున్నట్లు.. ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అందుకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

పట్టుబడుతున్నారన్నారు. అవ్వండి కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. అదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోందన్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కమాన్‌పూర్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురాష్కరించుకుని సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణి చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం అలుపెరగని పోరాటం సాగించిన ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లపాటు అధికారంలో ఉండి ప్రజల సంక్షేమం, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. అంతకు ముందు ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టె భూమయ్య, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఏ. ఎం. సీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు రాచకొండ రవి, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, దండే కిషన్, బొల్లపెల్లి శంకర్ గౌడ్, బైరి అంజయ్య గౌడ్, కుంభం శ్రీనివాస్, సుధాకర్, ఆకుల రమేష్, తోట రాజ్ కుమార్, ఎలాబోయిన రామ్మూర్తి, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మహిళా దొంగల హల్ చల్

**నాగర్ కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :**

అచ్చంపేట నియోజకవర్గంలో ఇద్దరు మహిళలు ఇంట్లోకి చొరబడి బంగారు చోరి చేసారు. టీచర్స్ కాలనీలో ధరణి అనే మహిళను బెదిరించి బంగారు ఇద్దరు గుర్తుతెలియని మహిళలు కాజేసారు. బురకాలు ధరించి న్యూ ఎక్సీడ్ స్కూల్ థర్డ్ ఫ్లోర్‌కు వెళ్లి అక్కడ ఉన్న మహిళను రూమ్ కిరాయి కావాలంటూ అడిగారు ముసుగులో వచ్చిన మహిళలు. అద్దెకు రూములు లేవని చెప్పిన చెప్పింది మహిళ. తర్వాత వాటర్ కావాలంటూ అడిగారు ముసుగు మహిళలు. నీటి కోసం లోపలికి వెళ్ళగా ఇంట్లోకి వచ్చి మహిళా మెడకు కండువా వేసి చంపబోయారు. తనను ఏం చేయవద్దు కావాలంటే బంగారు తీసుకోని అంటూ ముసుగు మహిళలతో వేడుకొంది..దాంతో 12 తులాల బంగారు తీసుకొని అక్కడి నుండి ఉడయించారు. విషయం తెలుసుకొని పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. .సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయిన దృశ్యాలును పరిశీలిస్తున్నారు.

# కమలంలో.. అంతర్గత పోరు..?

మొదటి పేజీ తరువాయి

నాలుగు జిల్లాల్లో గోల్కొండ జిల్లాకు సంబంధించిన అధ్యక్షుడు నియామకం అంశంలో.. ఆయన రాష్ట్ర బీజేపీ నాయ కత్వాన్ని ఎడాపెడా ఉతికి ఆరేశారట. ఎంఐఎం, బీఆర్ఎస్‌తో కుమ్మక్కై తిరిగిన.. ఉమా మహేంద్రకు? అధ్యక్ష పదవి ఎలా కట్టబెడతారంటూ మండిపడ్డారట. ఇప్పటికే అధ్యక్షులను ప్రకటించిన జిల్లాల్లో? మెజారిటీ జిల్లాల్లో అసంతృప్తి?. పీక్ స్టేజీలో ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్స్.. హాట్‌గా మారాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. అసలే.. ఎంపిక విషయంలో ఇబ్బందుల్లో ఉన్న అధిష్టానానికి? రాజాసింగ్ లాంటి వ్యక్తి ప్రశ్నలతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందంటూ ప్రచారం సాగుతోంది.తెలంగాణ బీజేపీ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే రాజా సింగ్ పేరు. ఆ పార్టీలో ఆయన ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థులను తనదైన శైలిలో ఇరకాటంలో పెట్టే వ్యక్తిగా రాజాసింగ్‌కు ఫాలోయింగ్ కూడా ఉంది. అలాంటి వ్యక్తి.. సొంతపార్టీపై చేసిన హాట్ కామెంట్స్.. రాష్ట్ర నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారాయనే టాక్ నడుస్తోంది. రాజాసింగ్ అంటే..ఒక మతానికి ఫైర్ బ్రాండ్‌గా చెబుతుంటారు. బీజేపీకి సంబంధించిన హిందువులు? ఆయన్ను అమితంగా ఇష్టపడుతారు. అలాంటి నేతకు.. ఇప్పుడు పార్టీలో ఆదరణ కరువైందనే వార్తలు గుప్పుమంటున్నాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా రాజాసింగ్ కనిపించకపోవటంతో? వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరునట్లు అవుతోంది. ఇక్కడే.. అసలైన ట్విస్ట్ ఉంది. నిజంగానే పార్టీ నేతలు? రాజాసింగ్‌ను దూరం పెడుతున్నారా..? లేక పార్టీ వ్యవహారాలు నచ్చక ఆయనే దూరంగా ఉంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్న ఫలంగా మరోసారి.. రాజాసింగ్ సొంత పార్టీపై సంచలనమైన వ్యాఖ్యలు చేయడంతో? ఆ పార్టీలో సంస్థాగతంగా ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితుల్లోకి పార్టీ శ్రేణులు వెళ్లారనే టాక్ బలంగా వినిపిస్తోంది. జిల్లాల అధ్యక్షుల నియామక అంశంలో? ఎంపీలు, ఎమ్మెల్యేలు.. వారి వారి నియోజక వర్గాలలో కొందరి పేర్లు ప్రతిపాదిస్తూ వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్టానానికి సూచనలు చేశారట. అందులో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా తన నియోజక వర్గంలోని గోల్కొండ జిల్లాకు ఎస్సీ లేదా బీసీ నేతని జిల్లా అధ్యక్షుడుగా నియమించాలని అధిష్టానానికి సూచనలు చేసినట్టుగా తెలుస్తోంది. కానీ.. ఎంఐఎం, బీఆర్ఎస్‌తో తిరిగిన ఉమా మహేందర్‌క అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు.. రెండు రోజులు పార్టీ నాయకత్వానికి డెడ్ లైన్ కూడా ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. ఈలోగా అధ్యక్షుడి అంశంలో పార్టీ నిర్ణయం మార్చుకోకపోతే .. తామేంటో చూపిస్తామంటూ హెచ్చరికలు కూడా జారీ చేశారట. గోల్కొండ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ ఆడియో రిలీజ్ చేశారు. అందులో.. తనపై ఎంత కుట్ర కోణం దాగి ఉందో తెలుస్తుందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అధిష్టానానికి మాతో పని లేధని అనుకుంటున్నారా..? మాతో అవసరం లేదని అనుకుంటున్నారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసేశారు. హిందూ ధర్మాన్ని ఆచరించడం నేర్చుకున్నాను తప్ప? కొంతమంది చేస్తున్నట్టుగా బ్రోకరిజాన్ని నేర్చుకోలేదనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

హిందూ ధర్మం కాని బ్రోకరిజం వల్లే? తెలంగాణలో ఎప్పుడో అధికారంలోకి రావాల్సిన పార్టీ వెనుకబడిపోయిందనేది రాజాసింగ్ వాదనగా తెలుస్తోంది. కొంతమంది ఉన్నంతకాలం.. తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమేనంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు రాజాసింగ్. అవసరమైతే? పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని.. తమకు పదవులు ముఖ్యం కాదంటూ.. పార్టీ నాయకత్వానికి చురకలు అంటించారు రాజాసింగ్.గత అసెంబ్లీ ఎన్నికల్లో.. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో కమలదళం ఎన్నికలకు వెళ్లింది. మిషన్-90 లక్ష్యంతో.. 90 స్థానాలు సాధిస్తామని చెప్పుకొచ్చిన కమలం నేతలు?తొమ్మిది సీట్లు కూడా సాధించలేకపోయారు. అదే అంశంపైనా రాజాసింగ్ ఫైనల్ టచ్ కూడా ఇచ్చేపారేశారు. తన బ్రాడ్ కాస్టింగ్ మీడియా గ్రూపులో.. పార్టీని, పార్టీ నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ మెసేజ్ రిలీజ్ చేశారు. పార్టీలో బీసీ నినాదంపైనా రాజాసింగ్ గట్టిగానే విమర్శలు చేశారు. బీసీల పార్టీ అంటారు. బీసీ ముఖ్యమంత్రి అంటారు.. కానీ స్టేట్ అధ్యక్షుడు, బీజేపీఎల్పీ ఫ్లోర్ లీడర్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా వేరే కులస్తులను నియమించారని.. ఇంకెక్కడి బీసీలంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు.. కాంట్రవర్రీగా మారాయట. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జిల్లాల అధ్యక్షుల నియామకం కావొచ్చు.. బీజేపీలో బీసీలకు ప్రాధాన్యత అంశంలో కావొచ్చు? రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి అధిష్టానం ఎలా తీసుకుంటుందనే అంశం ఉత్కంఠగా మారింది. తన అవసరం పార్టీకి లేదా.. పార్టీ నుంచి వెళ్లమంటే ?ఈ క్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై.. రాష్ట్రనాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందే చర్చ సాగుతోంది.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

- జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్
- ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటో గ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు.

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా






జర్న లిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణరావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి,

ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ చైర్మన్‌తో హోం మంత్రి అనిత భేటీ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

హోంమంత్రి వంగలపూడి అనిత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో సమావేశం అయ్యారు. తరువాత ఆమె మీడియాతో మాట్లాడారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుని కలిశాను. పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని 2017లో టీటీడీ పరిధిలోకి చేరింది. నాడు సీఎంగా చంద్రబాబు హయాంలో భూసేకరణ, మాస్టర్ ప్లాన్ కు కృషి చేసారు. గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధి మరుగునపడింది. వచ్చే మార్చి 10వ తేదీన ఉపమాక వెంకన్నస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం. లక్షన్నర మందికి పైగా భక్తులు ఉత్సవాలకు వచ్చే అవకాశముంది. కూటమి ప్రభుత్వం హయాంలో ఉపమాక వెంకన్నస్వామి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం. స్వామిని దర్శించుకుని, శ్రీవారి కల్యాణం వీక్షించడం సంప్రదాయం. ఉపమాకలో స్వామి సన్నిధి జాతరలో 20 రోజులపాటు మసాలదినుసులు అమ్ముతారు క్షేత్రపరిధిలో దొరికే మసాలా దినుసులు రోజువారీ ఆహారంలో తినడం ఆరోగ్యకరమని నమ్ముతారు. శ్రీవారు ఉపమాక క్షేత్రంలో రాత్రులు అక్కడే సేదతీరుతారని ప్రశస్తి. ప్రతి రోజూ వెంకన్నస్వామిని అభిషేకించే ఆలయం ఉపమాక ఒక్కటే నని అన్నారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనం జరిగే ఆలయం కూడా. నారదమహాముని చేతుల మీదుగా ఆలయం ప్రారంభించబడినట్లు పురణాలు చెబుతున్నాయ్. ఉపమాక ఆలయ అభివృద్ధి పట్ల టీటీడీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. గతంలో టీటీడీ ఈవో శ్యామలరావుకు కూడా వినతి పత్రమందించాం. నా నియోజకవర్గంలోని ఏకైక పురాణాలయాన్ని పున:వైభవంలోకి తీసుకువస్తామని అన్నారు.

# 22 గజాల పిచ్‌పై రోహిత్ చదరంగం.. ఖాయం



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**

13 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ప్రపంచ కప్‌ను గతేడాది భారత్‌కు అందించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. పొట్టి వరల్డ్ కప్-2024లో టీమిండియాను విజేతగా నిలిపి అందర్నీ గర్వించేలా చేశాడు. ఇప్పుడు అదే హిట్‌మ్యాన్ ముందు మరో బిగ్ చాలెంజ్ ఉంది. 12 ఏళ్లుగా ఊరిస్తున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టడం. ఫిబ్రవరి 19 నుంచి మొదలయ్యే టోర్నీలో టీమిండియాను గెలిపించే బాధ్యత రోహిత్ మీద ఉంది. టీ20ల్లో అనుకున్నది సాధించాడు కాబట్టి ఇక వన్డేల్లో తన డ్రీమ్‌ను నెరవేర్చుకోవాల్సిన టైమ్ ఇది. వన్డే ప్రపంచ కప్-2023 ట్రోఫీ తృటిలో చేజారినందున చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవడం రోహిత్‌కు ఆవశ్యకంగా మారింది. అందుకే అతడు పాత ఆయుధాన్ని బయటకు తీస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో ముగ్గురు స్పిన్నర్ల ఫార్ములాను భారత్ ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది. ముగ్గురు స్పిన్నర్లకు తోడుగా వెటరన్ పేసర్ మహ్మద్ షమి, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో కలిపి ఐదుగురు నిఖార్సయిన బౌలింగ్ యూనిట్‌తో బరిలోకి దిగాలని రోహిత్-కోచ్ గంభీర్ భావిస్తున్నా రట. ఈ టోర్నీలో భారత మ్యాచు లకు దుబాయ్ ఆతిథ్యం ఇస్తోంది. అక్కడి పిచ్‌లు స్పిన్ కంటే పేస్‌కు ఎక్కువగా అనుకూలిస్తాయి. ఇటీవల కాలంలో అక్కడ జరిగిన మ్యాచుల్లోనూ పేసర్లే ఎక్కువ ప్రభావం చూపారు. పైగా దుబాయ్ కండీషన్స్‌కు బంతి టర్న్ అయ్యే అవకాశాలూ తక్కువే. అయినా 22 గజాల పిచ్‌పై రోహిత్ మాత్రం స్పిన్ ఎత్తుతో ప్రత్యర్థులకు చెక్ పెట్టాలని భావిస్తున్నాడట. చాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో తొలుత అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్‌ను తీసుకున్నారు. సెలెక్టర్లు. అయితే అనూహ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో దూరమవడం, ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి అదరగొట్టడంతో ఆ ప్లేస్‌లో అతడ్ని భర్తీ చేశారు. అప్పటికే స్క్వాడ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌ను నాన్ ట్రావెలింగ్ రిజర్వ్‌కు షిఫ్ట్ చేసి మరీ వరుణ్‌ను జట్టులోకి తీసుకున్నారు. అతడి స్థానంలో మహ్మద్ సిరాజ్ లాంటి పేసర్‌ను తీసుకునే చాన్స్ ఉన్నా రోహిత్-గంభీర్ స్పిన్నర్ కావాలనే పట్టు బట్టారట. దుబాయ్ పిచ్‌లు ఇన్నింగ్స్ మధ్య లో నెమ్మదించడం, మ్యాచ్ విన్నర్ లాంటి స్పిన్నర్లు జట్టులో ఉండటం, బుమ్రా జట్టులో లేకపోవడంతో స్పిన్ ఫోకస్డ్‌గా వెళ్లాలని నిర్ణయించుకున్నాడట రోహిత్. ఒకవేళ అతడి ఎత్తులు గానీ పారితే భారత్ ఒడిలో మరో కప్పు వాలిపోవడం ఖాయం. మరి.. ఏం జరుగుతుందో ఇంకొన్ని వారాల్లో తేలిపోనుంది.



## బీసీసీఐ రూల్స్..
# విరాట్ కోహ్లీ తిప్పలు..?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ ప్రాక్టీస్‌ను కూడా మొదలు పెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతోపాటు ఆటగాళ్లంతా నెట్స్‌లో చమటోడుస్తున్నారు. ఈ టూర్‌లో ఆటగాళ్లకు బీసీసీఐ పది షరతులు పెట్టిన విషయం తెలిసిందే. బీసీసీఐ రూల్స్‌తో స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. రూల్స్ ప్రకారం ఈ టూర్‌లో క్రికెటర్ల ఫ్యామిలీ, అధిక లగేజ్, వ్యక్తిగత సిబ్బందిని అనుమతించలేదు. దీంతో విరాట్ కోహ్లీ తన వ్యక్తిగత చెఫ్ ను తీసుకెళ్లలేని పరిస్థితి. డైట్ విషయంలో కఠినంగా ఉండే కోహ్లీకి ఇది పెద్ద సమస్యగా మారింది. దీంతో అతను తన డైట్ ఫుడ్‌ను బయట నుంచి ఆర్డర్ పెట్టుకున్నాడు. ప్రత్యేకంగా చెఫ్ లేకపోవడంతో లోకల్ టీమ్ మేనేజర్‌కు చెప్పి తనకు కావాల్సిన వాటిని తెప్పించుకున్నాడు. కోహ్లీ అభ్యర్థన మేరకు ఫేమస్ ఫుడ్ పాయింట్ నుంచి ఫుడ్ ప్యాకెట్లను తెప్పించి కోహ్లీకి అందించినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ ఫుడ్‌ను కోహ్లీ అక్కడే తినేసి.. మరొక ప్యాకెట్‌ను జర్నీలో తినేందుకు తీసుకెళ్లాడు. కాగా, కొద్దిరోజుల క్రితం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టులో ఉన్న ఓ కీలక ఆటగాడు బీసీసీఐ నిబంధనలను తుంగలో తొక్కి భారీ లగేజీని స్వదేశానికి తీసుకొచ్చినట్టు తెలిసిందే. కొత్త నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనకు వెళ్లే ఒక ఆటగాడు.. 150 కిలోల వరకు (ఆ తర్వాత బీసీసీఐ చెల్లించదు) మాత్రమే లగేజీని తెచ్చుకునే అవకాశముంది. కానీ సదరు క్రికెటర్ మాత్రం ఏకంగా 27 బ్యాగుల్లో 250 కిలోల లగేజీని తెచ్చినట్టు ప్రముఖ హిందీ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. బ్యాగుల్లో 17 బ్యాట్లు, ఆ ఆటగాడి కుటుంబం, వ్యక్తిగత సిబ్బంది కోసం కొనుగోలు చేసిన విలువైన వస్తువులున్నట్టు తెలుస్తోంది. బోర్డుతో తనకున్న పరిచయాలతో అతడు లగేజీ బిల్ మొత్తం బీసీసీఐ ఖాతాలోనే వేసినట్టు సమాచారం. అయితే ఆ క్రికెటర్ ఎవరు? అనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. దీంతో ఈ టూర్‌లో క్రికెటర్లకు బీసీసీఐ కఠిన బంధనలు పెట్టినట్లు తెలిసింది.




# ఈ స్పెషల్ డాక్యుమెంటరీ చూశారా..?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**

భారత క్రికెట్ అభిమానులకు ఓ గుడ్‌న్యూస్. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా జర్నీని వివరిస్తూ ఓ స్పెషల్ డాక్యుమెంటరీ వచ్చేసింది. దీన్ని ఎక్కడ చూడొచ్చు అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. వన్డేల్లో రెండో అతిపెద్ద టోర్నమెంట్ అయిన చాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. ప్రతిష్టాత్మక టోర్నమెంట్ మొదలవడానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి మెగా టోర్నీ స్టార్ట్ కానుంది. ఇదే ఆఖరి చాంపియన్స్ ట్రోఫీ అనే వ్యాఖ్యలు వినిపిస్తుండటంతో ఈసారి కప్పు ఎగరేసుకుపోవాలని, చరిత్రలో నిలిచిపోవాలని అన్ని జట్లు పట్టుదలతో ఉన్నాయి. అటు అభిమానులు కూడా కొదమసింహాల మధ్య యుద్ధాన్ని చూసేందుకు సై అంటున్నారు. మునివేళ్ల మీద నిల్చోబెట్టే హైటెన్షన్ మ్యాచుల కోసం సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో టీమిండియా ఫ్యాన్స్‌కు ఓ గుడ్ న్యూస్. అదేంటో ఇప్పుడు చూద్దాం.. చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రయాణాన్ని వివరిస్తూ ఓ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్‌ను తయారు చేశారు. ధోని ఎరా నుంచి ప్రస్తుత రోహిత్ జమానా వరకు ఈ టోర్నమెంట్‌లో టీమిండియా ఆడిన తీరు, ఈ ఎడిషన్ కోసం జట్టు ప్రిపరేషన్, గత జ్ఞాపకాలు.. ఇలా అన్నింటి మిళితంగా దీన్ని రూపొందించారు. 'భారత్ కా సఫర్' (భారత జట్టు ప్రయాణం) అనే పేరుతో దీన్ని అందుబాటులోకి తెస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల్ని టెలికాస్ట్ చేయనున్న జియోహాట్‌స్టార్‌లోనే ఈ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్ కూడా స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన పోస్టర్ తాజాగా బయటకొచ్చింది. ఇందులో చాంపియన్స్ ట్రోఫీ-2013 విన్నింగ్ టీమ్ సభ్యులైన ధోని, కోహ్లీ, రోహిత్, జడేజా, భువనేశ్వర్, రైనా, పాండ్యా, ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్, కేదార్ జాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తదితరుల్ని చూడొచ్చు. ఈ సిరీస్‌ను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# టీమిండియాకు షాక్..!

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**

ఐసీసీ చాంపియన్ ట్రోఫీ పాకిస్థాన్‌లో ఈ నెల 19 నుంచి మొదలుకానున్నది. టీమిండియా తన మ్యాచులన్నీ దుబాయి వేదికగా ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. మెగా ఈవెంట్‌కు ముందు టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. మోకాలి గాయంతో బాధపడుతున్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వేసిన బంతిని పంత్ భారీ షాట్ ఆడేందుకు యత్నించాడు. అయితే, బంతిని ఎడమ మోకాలిని తాగింది. దాంతో పంత్ నొప్పితో విలవిలలాడిపోయాడు. వెంటనే ఫిజియో కమలేష్ జైన్ ప్రాథమిక చికిత్స అందించాడు. ఆ తర్వాత గాయం పరిస్థితిని అంచనా వేసేందుకు నెట్స్ నుంచి బయటకు తీసుకువచ్చారు. మొదటల్లో కాస్త నొప్పి ఎక్కువగానే ఉన్నా.. గాయం అంత తీవ్రంగా ఏమీ లేదని తెలుస్తుంది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ పంత్ ప్యాడ్స్ ధరించి ప్రాక్టీస్ కోసం నెట్స్‌లో చేరాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి నెట్స్‌కు చేరుకొని.. అక్షర్ పటేల్‌తో సరదాగా కనిపించాడు. పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తరఫున బరిలోకి దిగబోతున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులన్నీ దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడుతుంది. 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడుతుంది. గ్రూప్-ఏ, గ్రూప్-బీలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు వెళ్తాయి. ఇదిలా ఉండగా టీమిండియా ఇప్పటి వరకు రెండుసార్లు చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. 2002లో శ్రీలంకతో సంయుక్త విజేతగా నిలిచింది.

2013లో భారతదేశం ఐదు పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇదిలా ఉండగా.. చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయి చేరిన ఆటగాళ్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. కటక్‌లో ఇంగ్లాండ్‌పై సెంచరీ చేసిన



కెప్టెన్ రోహిత్, చివరి మ్యాచ్‌లో అర్థ సెంచరీతో రాణించిన విరాట్ కోహ్లీ మంచి మూడ్‌లో కనిపించారు. బ్యాట్స్‌మెన్ నెట్ ప్రాక్టీస్ సమయంలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, పంత్‌తో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రాక్టీస్ చేయించాడు. మహమ్మద్ షమీ బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్‌తో ఎక్కువ సమయం గడిపాడు.

# ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల..!

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**

మండు వేసవిలో క్రికెట్ ప్రేమికులను ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ వెల్లడించింది. ఈ లీగ్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ఆరంభమై మే 25న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. ఇందులో భాగంగా 65 రోజుల పాటు దేశంలోని 13 నగరాల్లో మొత్తంగా 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. ఆరంభ, ఫైనల్ మ్యాచ్‌లకు కూడా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇక షెడ్యూల్‌లో 12 డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు) మ్యాచ్‌లున్నాయి. ఎప్పటిలాగే వైజాగ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్, ధర్మశాలను పంజాబ్ కింగ్స్,

గువాహటిని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలు తమ రెండో హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకున్నాయి. దీంతో ఆయా వేదికల్లో రెండేసి మ్యాచ్‌లు జరుగనుండగా, ధర్మశాల మాత్రం మూడు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. వైజాగ్‌లో మార్చి 24న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, 30న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఢిల్లీ జట్టు తలపడుతుంది.గతేడాది ఉప్పల్ మైదానం ఏడు లీగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వగా..

ఈసారి ఆ సంఖ్య పెరిగింది. ఎందుకంటే ప్లేఆఫ్స్‌లో భాగంగా క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఇక్కడ జరగనుండడమే. దీంతో హైదరాబాద్‌లో జరిగే మొత్తం మ్యాచ్‌ల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. ఇక మార్చి 23న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో తమ ఆరంభ మ్యాచ్‌ను ఆడనుంది. అలాగే క్వాలిఫయర్ 2, ఫైనల్ మ్యాచ్‌లకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ షెడ్యూల్

| తేదీ | ప్రత్యర్థి | వేదిక | సమయం |
|---|---|---|---|
| మార్చి 23 | రాజస్థాన్ | హైదరాబాద్ | మ. 3.30 |
| మార్చి 27 | లఖ్‌నవూ | హైదరాబాద్ | రా. 7.30 |
| మార్చి 30 | ఢిల్లీ | విశాఖపట్నం | మ. 3.30 |
| ఏప్రిల్ 03 | కోల్‌కతా | కోల్‌కతా | రా. 7.30 |
| ఏప్రిల్ 06 | గుజరాత్ | హైదరాబాద్ | రా. 7.30 |
| ఏప్రిల్ 12 | పంజాబ్ | హైదరాబాద్ | రా. 7.30 |
| ఏప్రిల్ 17 | ముంబై | ముంబై | రా. 7.30 |
| ఏప్రిల్ 23 | ముంబై | హైదరాబాద్ | రా. 7.30 |
| ఏప్రిల్ 25 | చెన్నై | చెన్నై | రా. 7.30 |
| మే 02 | గుజరాత్ | అహ్మదాబాద్ | రా. 7.30 |
| మే 05 | ఢిల్లీ | హైదరాబాద్ | రా. 7.30 |
| మే 10 | కోల్‌కతా | హైదరాబాద్ | రా. 7.30 |
| మే 13 | బెంగళూరు | బెంగళూరు | రా. 7.30 |
| మే 18 | లఖ్‌నవూ | లఖ్‌నవూ | రా. 7.30 |






# 100 కోట్లు?



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**


అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో ఈ నెల 7న విడుదలైన ఈ సినిమా వందకోట్ల క్లబ్‌లోకి చేరినందుకు చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో తొలి వందకోట్ల సినిమాగా ఇది నిలిచిందని ఆదివారం మేకర్స్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 'అన్-సీజన్‌లో విడుదలైనప్పటికీ, ఆదివారాలు తప్ప సెలవులు లేనప్పటికీ, హెచ్‌డీ వెర్షన్ తొలిరోజే లీకైనప్పటికీ.. ఆవేమీ 'తండేల్'పై ప్రభావం చూపించ లేకపోయాయి. సెకండ్ వీకెండ్ ముగియక ముందే వందకోట్లకు పైగా వసూళ్లు సాధించింది. డొమస్టిక్ మార్కెట్లోనే కాక, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు కూడా 'తండేల్' లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్ ఈవెన్ అయి, లాభాల బాటలో పయనిస్తుంది. ఇంతటి విజయానికి కారకులైన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని మేకర్స్ ప్రకటనలో పేర్కొన్నారు.



## కేక పుట్టిస్తోన్న రశ్మిక..?

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

ప్రస్తుతం వరుస విజయాలతో కన్నడ భామ రశ్మిక మందణ్ణ బాలీవుడ్‌లో కవాతు చేస్తోంది. రశ్మిక నాయికగా రూపొందిన తాజా హిందీ చిత్రం 'ఛావా' టాక్ ఎలా ఉన్నా భారీ వసూళ్ళు చూస్తోంది. దాంతో రశ్మిక కిట్‌లో మరో హిట్ పడ్డట్టే! ఈ సినిమాకు ముందు రశ్మిక నటించిన 'ఏనిమల్' హిందీ చిత్రం బంపర్ హిట్‌గా నిలచింది. ఇక 'పుష్ప-2' హిందీలో డబ్ అయి అక్కడా జయకేతనం ఎగురవేసింది. అలా వరుసగా మూడు బంపర్ హిట్స్ కొట్టేసిన రశ్మిక హిందీలో 'హ్యాట్రిక్' సొంతం చేసుకుందన్న మాట! ఇలా సౌత్ లాంగ్వేజెస్ లో సినిమాలు చేస్తూనే ఉత్తరాదిన కూడా విజయకేతనం ఎగరేసిన కన్నడ భామల్లో బి.సరోజాదేవి తరువాత రశ్మికనే ఆ స్థాయి సక్సెస్ సాధించిందని చెప్పవచ్చు. కన్నడసీమలో పుట్టిన భామలు, ఆ ప్రాంతానికి చెందిన ముద్దుగుమ్మలు సైతం బాలీవుడ్‌ను భమ్‌చిక భమ్ ఆడించిన వారున్నారు. అలాంటి వారిలో ఐశ్వర్యారాయ్ బచ్చన్‌ను ముందుగా చెప్పుకోవాలి. ఈ మంగళూరు బ్యూటీ తమిళ చిత్రం 'ఇరువర్'తో పరిచయమైనా, బాలీవుడ్ బాట పట్టాకే బంపర్ హిట్స్ సొంతం చేసుకుంటూ సాగారామె. కొన్ని తెలుగు చిత్రాల్లోనూ మురిపించిన పొడుగుకాళ్ళ సుందరి శిల్పాశెట్టిసైతం మంగళూరు ముద్దుగుమ్మనే. ఆమె కూడా ఉత్తరాదిన సక్సెస్ రూటులో సాగిపోయారు. జెనీలియా డిసౌజా ముంబైలోనే కన్ను తెరచినా ఆమె కన్నవారు కన్నడనేలకు చెందినవారే! అలా ఆమె కూడా మంగళూర్ బ్యూటీ అని చెప్పొచ్చు. దీపికా పదుకొణే 'ఓం శాంతి ఓం' హిందీ చిత్రంతో బాలీవుడ్ కు పరిచయం అయ్యాక అక్కడే తన లక్ టెస్ట్ చేసుకుంటూ ఆమె కూడా వరుస విజయాలు చూశారు. ప్రస్తుతం బాలీవుడ్ టాప్ ఫైవ్ హీరోయిన్స్ లో తనకంటూ ఓ స్థానం సంపాదించారు దీపిక. సౌత్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా వెలిగి, తరువాత తమిళనాడు ముఖ్యమంత్రి అయిన జయలలిత కూడా కన్నడనాటనే జన్మించారు. ఆమె మాతృభాష తెలుగు కావడం విశేషం! ఈమె కూడా ధర్మేంద్ర సరసన 'ఇజ్జత్' అనే సినిమాలో నటించి మురిపించారు.వీరందరి కన్నా మిన్నగా దక్షిణాది భాషల్లో నటిస్తూనే ఉత్తరాదిన సైతం తనదైన బాణీ పలికించిన కన్నడ నాయికగా బి.సరోజాదేవినే చెప్పుకోవాలి. "పైగామ్, ససురాల్, ఓపెరా హౌస్, హాంగ్ కాంగ్, ప్యార్ కియా తో డర్నా క్యా, బేటీ బేటే, దూజ్ కాచాంద్, ప్రీత్ న జానే రీత్, దిల్వార్, హరి దర్శన్" వంటి సినిమాల్లో బి.సరోజాదేవి నటించారు. అప్పటి టాప్ స్టార్స్ అయిన దిలీప్ కుమార్, రాజ్ కుమార్, రాజేంద్ర కుమార్, షమ్మీకపూర్, అజిత్ వంటి వారితో కలసి నటించారామె.సరోజాదేవి తరువాత అలా సాగుతున్న కన్నడ సుందరిగా ఇప్పుడు రశ్మిక నిలిచారు. సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతోన్న 'సికందర్'లోనూ 'థామ' అనే మరో హిందీ చిత్రం లోనూ రశ్మిక నటిస్తున్నారు. ఇవి కాకుండా శేఖర్ కమ్ముల 'కుబేర', రాహుల్ రవీంద్రన్ 'ద గర్ల్ ఫ్రెండ్' కూడా హిందీలో అనువాదమవ్వనున్నాయి. మరి ఈ చిత్రాలతో రశ్మిక ఏ లాంటి సక్సెస్ సొంతం చేసుకుంటారో చూడాలి.



## విజయ్ దేవరకొండ కుంభమేళా ఫొటోలు వైరల్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

టాలీవుడ్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కుటుంబ సభ్యులతో కలిసి ఇటీవల మహా కుంభమేళాలో-2025) పాల్గొన్న సంగతి తెలిసిందే! తల్లి మాధవితో కలిసి ఆయన ప్రయాగ్‌రాజ్ వెళ్లి పుణ్యస్నానమాచరించారు. అనంతరం ఆయన కాశీ విశ్వనాథుని దేవాలయాన్ని సందర్శించారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఉద్దేశించి తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఫొటోలు షేర్ చేశారు. కాశీలో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి దర్శకుడు వంశీ పైడిపల్లి, స్నేహితులతో ఫొటోలు దిగారు. "2025 కుంభమేళా మన సంస్కృతి సంప్రదాయాలతో మమేకమవుతూ సాగిన ప్రయాణం. ఇందులో నా బృందంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు పొందు పరచుకున్నాను. అమ్మతో కలిసి పూజల్లో పాల్గొనడం చాలా ప్రత్యేకంగా అనిపించింది. అదే విధంగా నాకెంతో ఇష్టమైన స్నేహితులతో కాశీకి వెళ్లొచ్చాను" అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చారు. సినిమా థియేటర్లు మరోవైపు, మహాకుంబ మేళాలో సినీ తారలు భారీగా పాల్గొని పుణ్య స్నానమాచరించారు. తాజాగా అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇటీవల కాశీ వెళ్లొచ్చిన విషయం తెలిసిందే. తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి కాశీ విశ్వనాథుని సందర్శించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ చేయగా వైరల్ అవుతున్నారు. .విజయ్ దేవరకొండ వరుస పరాజయాలతో సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఆయన దృష్టి అంతా 'కింగ్‌డమ్'పైనే ఉంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ నటిస్తున్న 12వ చిత్రమిది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం.

## ఆ ఎపిసోడ్ అదిరిపోతుందట?

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :**

అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in